డబల్‌విదేశీ పిల్లలకు ఇది కూడా విశేష అవకాశం ఎందుకంటే ఇప్పుడు ప్రియమైనవారు. డబల్‌విదేశీయుల సంఖ్య పెరిగిపోతే ఏం చేస్తారు! భారతవాసీయులు ఎలా అయితే డబల్‌విదేశీయులైన మీకు అవకాశం ఇచ్చారో అదేవిధంగా మీరు కూడా ఇతరులకు అవకాశం ఇస్తారు కదా! ఇతరుల సంతోషంలో మన సంతోషాన్ని అనుభవం చేసుకోవడమే మహాదానిగా అవ్వటం.

## సహజయోగి మరియు ప్రయోగి యొక్క వివరణ ..... 15-1-83

సదా సహజయోగి యొక్క స్థితిలో స్థితులుచేసే, సుఖసాగరుడైన శివబాబా మాట్లాడుతున్నారు

ఈరోజు బాప్‌దాదా తన యొక్క సహయోగి భుజాలను చూస్తున్నారు. నా యొక్క సహయోగి భుజాలు శ్రేష్ఠకార్యాన్ని ఏవిధంగా సఫలం చేస్తున్నారు అని. ప్రతి భుజం యొక్క దివ్య అలౌకిక కార్యం యొక్క వేగం చూసి బాప్‌దాదా హర్షిస్తూ ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. బాప్‌దాదా చూస్తూ ఉంటారు - కొన్ని కొన్ని భుజాలు సదా అలసిపోనివారిగా మరియు ఒకే శ్రేష్ఠ ఉత్సాహ ఉల్లాసాలతో మరియు తీవ్రవేగంతో సహయోగిగా ఉన్నారు మరియు కొంతమంది కార్యం చేస్తూ ఉంటారు కానీ మధ్యమధ్యలో ఉత్సాహ ఉల్లాసాలలో తేడా వస్తుంది. కానీ సదా అలసిపోని, తీవ్రవేగంతో వెళ్ళే భుజాల యొక్క ఉత్సాహ ఉల్లాసాలు చూసి మరలా వారు కూడా తీవ్రవేగంతో కార్యం చేయటం ప్రారంభిస్తున్నారు. ఒకరికొకరు సహయోగం ద్వారా వేగాన్ని తీవ్రం చేసుకుంటూ వెళ్తున్నారు.

బాప్‌దాదా ఈరోజు మూడు రకాలైన పిల్లలను చూస్తున్నారు. ఒకరు - సహజయోగి, రెండవవారు - ప్రతి విధిని మాటిమాటికి ప్రయోగించే ప్రయోగి. మూడవవారు - సహయోగి. ముగ్గురు యోగులే కానీ రకరకాల స్థితులలో ఉన్నారు. సహజయోగులు సమీప సంబంధము మరియు సర్వప్రాప్తులు ఉన్న కారణంగా సహజయోగాన్ని సదా, స్వతహాగా అనుభవం చేసుకుంటు న్నారు. సదా సమర్ధస్వరూపంగా ఉన్న కారణంగా నేను బాబా వాడిని ఈ నషాలో సదా అనుభవం చేసుకుంటున్నారు. నేను ఆత్మను, నేను బాబా పిల్లవాడిని అని జ్ఞాపకం చేసుకోవలసిన అవసరం లేదు. నేనే ఇలా ఈ అనుభవం యొక్క నషాతో స్వతహాగా ప్రాప్తిస్వరూపంగా ఉంటారు. సహజయోగికి సర్వ సిద్ధులు స్వతహాగా అనుభవం అవుతాయి. అందువలనే సహజయోగులు సదా శ్రేష్ఠ ఉత్సాహ ఉల్లాసాల యొక్క సంతోషంలో ఏకీరసంగా ఉంటారు. సహజయోగులు సర్వప్రాప్తుల యొక్క అధికార స్వరూపంలో సదా శక్తిశాలి స్థితిలో స్థితులై ఉంటారు.

ప్రయోగం చేసే ప్రయోగీలు సదా ప్రతి స్వరూపం యొక్క, ప్రతి వాక్యం యొక్క ప్రాప్తి స్వరూపాన్ని ప్రయోగం చేస్తూ ఆ స్థితిని అనుభవం చేసుకుంటారు. కానీ అప్పుడప్పుడు సఫలత అనుభవం చేసుకుంటారు, అప్పుడప్పుడు శ్రమను అనుభవం చేసుకుంటారు కానీ ప్రయోగిగా ఉన్న కారణంగా, బుద్ధి అభ్యాసం యొక్క ప్రయోగశాలలో బిజీగా ఉన్న కారణంగా 75% మాయ నుండి రక్షణగా ఉంటారు. కారణం ఏమిటి? ప్రయోగి ఆత్మకి క్రొత్త క్రొత్త రకరకాలైన అనుభవాలు చేసుకోవాలనే కోరిక ఉంటుంది. ఈ కోరికలో నిమగ్నమై ప్రయోగశాలలో ఉన్న కారణంగా మాయ నుండి రక్షణగా ఉంటుంది. కానీ ఏకీరసంగా ఉండదు. అప్పుడప్పుడు అనుభవం


Created by Universal Document Converter

అయినప్పుడు చాలా ఉత్సాహ ఉల్లాసాలతో ఉంటుంది మరియు అప్పుడప్పుడు విధి ద్వారా సిద్ధి యొక్క ప్రాప్తి తక్కువగా ఉన్న కారణంగా ఉత్సాహ ఉల్లాసాలలో తేడా వస్తుంది. ఉత్సాహ ఉల్లాసాలు తక్కువైన కారణంగా శ్రమగా అనిపిస్తుంది. అందువలనే అప్పుడప్పుడు సహజయోగిగా, అప్పుడప్పుడు శ్రమ చేసే యోగిగా ఉంటారు. నేను ఆత్మను, పిల్లవాడిని, మాష్టర్ సర్వశక్తివంతుడిని - ఈ స్మృతి ద్వారా సిద్ధిని పొందడానికి మాటిమాటికి ప్రయత్నిస్తూ ఉంటారు. అప్పుడప్పుడు ఈ స్థితిలో స్థితులై ఏది ఆలోచిస్తే అది అనుభవం చేసుకుంటారు. అప్పుడప్పుడు మాటిమాటికి ఆలోచించిన తర్వాత ఆ స్వరూపంగా అవుతారు. వీరినే ప్రయోగి ఆత్మ అంటారు. సహజయోగి అంటే అధికారస్వరూపం. మాటిమాటికి అధ్యయనం చేసేవారు ప్రయోగి ఆత్మలు. ఈరోజు బాబా సహజయోగి ఎవరు మరియు ప్రయోగి ఎవరు అనేది చూస్తున్నారు. ప్రయోగి కూడా అప్పుడప్పుడు సహజయోగిగా అయిపోతుంది కానీ సదా కాదు. ఏ సమయంలో ఏ స్థితి ఉండాలో ఆవిధంగా స్థూల ముఖం యొక్క రూపం కూడా మారుస్తూ ఉంటుంది. మనస్సు యొక్క స్థితి ముఖం యొక్క రూపం ద్వారా తెలుస్తుంది. బాప్‌దాదా ప్రతి పిల్లవాని యొక్క స్థితిని కూడా చూస్తున్నారు. మరియు రూపాన్ని కూడా చూస్తున్నారు. రోజంతటిలో ఎన్ని రూపాలు మారుస్తున్నారు! మీ యొక్క రకరకాల రూపాలు గురించి తెలుసా? సాక్షి అయ్యి స్వయాన్ని చూసుకుంటున్నారా? బాప్‌దాదా అయితే ఈ అనంతమైన ఆటను ఎప్పుడు కావాలంటే అప్పుడు చూస్తూ ఉంటారు.

లౌకిక ప్రపంచంలో ఒకరే రకరకాల రూపాలు మార్చి నవ్వు వచ్చే ఆట చూపిస్తారు కదా! విదేశంలో ఈ ఆట ఉంటుందా? ఇక్కడ ప్రత్యక్షంలో ఇటువంటి ఆట ఆడటంలేదు కదా? ఇక్కడ కూడా ఒకోసారి బరువు కారణంగా లావుగా అయిపోతున్నారు మరియు అప్పుడప్పుడు ఆలోచించే సంస్కారం ఉన్న కారణంగా పొడవుగా అయిపోతున్నారు మరియు అప్పుడప్పుడు బలహీనంగా అయిపోయిన కారణంగా తమని తాము చాలా చిన్నగా చూసుకుంటున్నారు. అప్పుడప్పుడు చిన్నగా, అప్పుడప్పుడు పొడవుగా, అప్పుడప్పుడు పెద్దగా అయిపోతున్నారు. ఈ ఆట బావుందనిపిస్తుందా? డబల్‌విదేశీయులందరు సహజయోగులేనా? ఈరోజు సహజయోగం యొక్క చార్ట్ ఉందా? కేవలం ప్రయోగం చేసే ప్రయోగులు కాదు కదా! డబల్‌విదేశీయులు మధువనం నుండి సదాకాలికంగా సహజయోగిగా ఉండే అనుభవం చేసుకుని వెళ్తున్నారా? మంచిది- సహయోగి కూడా యోగియే దాని వివరణ మరోసారి వినిపిస్తాను.


Created by Universal Document Converter